**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

# COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

అచ్చమాంబ, గుండు

శ్రీ విక్టోరియా మహారాజ్ఞీచరిత్రము

కాకినాడ, 1904

Record no. 785

Accamāmba, Guṇḍu

Śrī Viktōriyā mahārājñīcaritramu

Kākināḍa, 1904

Record no. 785

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

అచ్చమాంబ, గుండు.
శ్రీ విక్టోరియా మహారాజ్ఞీచరిత్రము / గుండు అచ్చమాంబ. - కాకినాడ : సుజనరంజనీ ముద్రాక్షరశాల, 1904.
2, 44, 3, 2 p. ;18 cm.
Record no. 785

Accamāmba, Guṇḍu.
Śrī Vikṭōriyā mahārājñīcaritramu / Guṇḍu Accamāmba.- Kākināḍa : Sujanarañjanī Mudrākṣaraśāla, 1904.
2, 44, 3, 2 p. ;18 cm.
Record no. 785

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీ విక్టోరియా మహారాజ్ఞి చరిత్రము

S1.No. 517

Acc.No. ~~12936~~
12950

చరిత్ర

785

BY

# G. ATCHAMAMBA

WITH

*a Translation in English*

BY

## G. VASUDEVA SASTRI,

*District Registrar,*

**GODAVARI.**

12/4/1904

OFFICE OF THE REGIS... REGIST... 6 NOV. 190.. MADRAS.

COCANADA:

PRINTED BY PROPRIETOR P. BRAHMANANDA ROW AT THE SUJANARANJANI PRESS AND PUBLISHED BY G. VASUDEVA SASTRI.

1904.

[Copy Right.]

[PRICE, AS. 4.

# విక్టోరిఁ

శ్రీ గుండు [illegible]

ఏతద్గ్రంథకర్త్రి

మేనమామయు గోదావరి డి॥ రిజస్ట్రారునగు

గుండు వాసుదేవశాస్త్రిచే

హూణభాషాంతరీకరణముతోఁ

బ్రిచరితము.

Sl.No. 517
Acc.No 12936
REGISTERED
– NOV 1904
MADRAS.

కాకినాడ:
సుజనరంజనీ ముద్రాక్షరశాల.
1904.

కాపీరైటు.] [వెల, రు 0-4-0.

12274/1904
... OF THE P...
MADRAS.

# PREFACE.

THIS book of my niece, G. Atchamamba, is the fourth of her works. The subject has been well chosen, the heroine being our late Queen-Empress of India, who well deserved the Sanskrit Motto, "*Na Vishnuh prudhivi patihi,*" *i. e.*, no one becomes the sovereign of a country who has not been born with the power of Vishnu, the Protector. This work is an humble tribute paid to Her Majesty, out of pure devotion to Her Majesty's virtues, by one of Her Majesty's loyal subjects.

This was finished just before the 1st January, 1903 and was read, at Vizagapatam, with the Coronation Group Photo in the chair, in the presence of the Pundits assembled in my house, to celebrate the Coronation Festival of Their Majesties, the King-Emperor, Edward VII and Queen-Empress, Alexandrina.

☞ An English Translation has been added at the end, for the sake of the English-reading public so that they might understand the original, in its real spirit, as near as possible.

COCANADA,
*5th October 1904.*

G. VASUDEVASASTRI.

శ్రీరస్తు.

# పీఠిక.

'నావిష్ణుః పృథివీపతిః' అనువాక్యము ననుసరించి శ్రీవిక్టోరియామహారాజ్ఞిగారు విష్ణ్వంశసంభూతురాలనియు, నింతకాల మవిచ్ఛిన్నముగ రాజ్యపరిపాలన మొనర్చి దేశము నుస్థితికిఁదెచ్చి ప్రజాసంరక్షణమె ముఖ్యముగ నెంచి "సదయప్రభ్వి" యను బిరుదొందిన శ్రీరాజ్ఞిగారిచరిత్ర మత్యంతము నీతిదాయకమనియును, ప్రభువులయెడఁగలకృతజ్ఞత సూచించుట ప్రజలకు సామాన్యధర్మమనియు, నెంచి యీగ్రంథమును జిరంజీవినియు నామేనగోడలు నగుగుండు, అచ్చమాంబిక రచియించెను. బాల్యదశనుండియు ధర్మదయాస్వభావము గలిగి, రాజ్యపదస్థురాలయ్యు వినయాదిసద్గుణముల నొప్పి, సర్వాధికారిణి యయ్యు మతాచారపరతంత్రతమ భాసిల్లి, సర్వైశ్వర్యసంపన్నురాలయ్యు శిశుపరిపాలనాదక్షత వహించి, హిందూమహారాజ్య మాక్రమించియుఁ బరమతద్వేషిణి గాక యెల్ల జనులకుఁ దల్లియై చల్లనిచూడ్కితో న్యాయపరిపాలన మొనర్చుచు దేశమును సర్వవిధముల నభివృద్ధికిఁదెచ్చిన శ్రీమహారాజ్ఞిగారి చరిత్ర మెవ్వరికి శ్లాఘనీయము గాకయుండును?

ఈపుస్తకమున నించుమించుగా నూటయేఁబదిపద్యములు కలవు. దీనిని వ్రాయుటలో, మ. రా. రా. శ్రీ, కం॥ వీరేశలింగముపంతులుగారు వచనమున వ్రాసిన శ్రీ రాజ్ఞీచరిత్ర మిక్కిలి సహాయమొనర్చెను.

నేను విశాఖపట్టణము రిజిష్ట్రారుగానుండఁగా మనచక్రవర్తి లగు సప్తమైడ్వర్డుగారి పట్టాభిషేక మహోత్సవమునకు సరిగా ముగింపఁబడుటచే నీషాంతము నాఁ డస్మద్గృహంబున జరిగిన పండితసభయందు, మ. రా. రా.

శ్రీ, గొడే, నారాయణగజపతిరాయనింగారి యాస్థానపండితులలో నొకరగు బ్రహ్మశ్రీ, అయలసోమయాజుల, వేంకటరమణయ్యగారిచేఁ జదివింపఁబడియె. ఇంగ్లీసుచదువరులకు నుపయోగమగునటు లీగ్రంథమునకు నాంగ్లేయభాషాంతరీకరణమునుగూడ ననుబంధముగ వ్రాసి యిందుఁజేర్చితి.

పండితాగ్రేసరు లగుమహనీయుల కేతద్గ్రంథకర్త్రి యొనరించు నేతత్పద్యరూపక మగువిజ్ఞాపన:—

చ॥ ఇలఁ గలసత్కవిప్రకర • మెంతయు లక్షణవేత్తలై సభా
స్థలులఁ జెలంగుపండితవి • తానములుం దమకూర్మిపుత్త్రియుం
జెలియలుగాఁదలంచి నను • జిత్తముల న్గ్రహించి తప్పులం
గలిగినఁ జూచి దిద్దుదురు • గాత క్షమింతురు గాతనిచ్చలున్ !!

ఇట్లు,

కాకినాడ.
అక్రోధి సం॥ భాద్రపద
బ ౧౧ బుధవారము.

గుండు, వాసుదేవశాస్త్రి.

---

# విషయసూచిక.


| ప్రథమభాగము. | | | | పేజి. |
|---|---|---|---|---|
| ప్రార్థనలు<br>కథాప్రారంభము | ... | ... | ... | 1 |
| తల్లిదండ్రులు<br>జననము | ... | ... | ... | 2 |
| నామకరణము<br>బాల్యదశ | ... | ... | .. | 3 |
| ద్వితీయభాగము. | | | | |
| సింహాసనాధిరోహణము<br>వాగ్దానములు | ... | ... | ... | 9 |
| పట్టాభిషేకోత్సవము | ... | ... | ... | 12 |
| వివాహము | ... | ... | ... | 16 |
| సంతానము | ... | ... | ... | 19 |
| శిశుపోషణ | ... | ... | ... | 22 |
| తృతీయభాగము. | | | | |
| హిందూదేశమువశపఱచుకొనుట ... | | ... | ... | 33 |
| చక్రవర్తినీబిరుదము<br>జూబ్లి | .. | ... | ... | 34 |
| డైమండుజూబ్లి<br>దేశాభివృద్ధి | ... | ... | ... | 35 |
| అల్బర్టు యెడ్వర్డుగారి<br>పట్టాభిషేకోత్సవము | ... | ... | ... | 37 |

# CONTENTS.


| PART I. | PAGE. |
|---|---|
| Prayers | 1 |
| Introduction, Parentage | 2 |
| Birth | 3 |
| Name-giving, Early Life | 4 |
| **PART II.** | |
| Declaration | 13 |
| Coronation | 17 |
| Wedding | 20 |
| Children | 24 |
| **PART III.** | |
| The Title of the 'Empress of India.' Jubilee, Diamond Jubilee | 40 |
| Progress of the country | 41 |
| The Coronation of Edward VII, King-Emperor of India | 43 |


# శ్రీ విక్టోరియామహారాజ్ఞీచరిత్రము.

## ప్రథమ భాగము.

### ప్రార్థనలు.

ఉ. శ్రీమణిఁ దాల్చి వెల్గు సర ♦ సీరుహనాభుఁ డటంచుఁ గొల్చి, వా
ణీమహిళాకళత్రుఁడె ము ♦ నిప్రవరస్తుతుఁ డంచు మ్రొక్కి, గౌ
రీమహనీయగాత్రుఁడె వ ♦ రిష్ఠుఁడటంచును బూజచేసి, త
త్స్వామియనంతతత్త్వము ప్ర ♦ శాంతికినై భజియింతు నాత్మలోన్. 1

గీ. విఘ్నపతిఁ గొల్చి, వాణి సే ♦ వించి, భక్తి
నిష్టదేవతాస్తుతి సల్పి, ♦ తుష్టిమీఱ
రాణిగారిచరిత్రంబు ♦ వ్రాయుచుంటి
నవధరింపుము దేవ మ ♦ హానుభావ. 2

### ప్రారంభము.

క. కల దాకలండన్ పట్టణ
మలఘువిభవహర్మ్యరథగ ♦ జాశ్వసుభట సం
స్తుల హానోవరు వంశ
స్థు లేలుచుందురుముదంబు ♦ తో జను లెన్నన్. 3

## : తల్లిదండ్రులు :

సీ. శ్రీమహారాజ్ఞి పి ♦ తామహుఁ డైనట్టి
మూఁడవజార్జి కెం ♦ పు నగడించె
వయ సెనుబది రెండు ♦ వత్సరంబులు ప్రీతి
నతఁ డేలె రాజ్యంబు ♦ నఱువ దేఁడ్లు
పదునేను సంఖ్యగాఁ ♦ బడసె సంతానంబుఁ
బదియేండ్లు ధరఁ బ్రోచెఁ ♦ బ్రథమసుతుఁడు
దివి ద్వితీయుఁడు చేర ♦ భువి నేలె మూఁడవ
సుతుఁ డేడువర్షము ♦ ల్సుఖముగాను
రాణితండ్రి నాల్గవవాఁడు ♦ రహిఁ జెలంగెఁ
గ్రమత, జార్జి, యార్క్, ప్రభు ♦ గ్రామణు లని
విలియ, మెడ్వర్డు లనుపేర్ల ♦ వెలిసి రిలను
శాక్సి- కోబర్గప్రభుపుత్రి ♦ సాధ్విమాత. 4

ఉ. మూఁడవజార్జి, జార్జిసుత ♦ ముద్దులచార్లొటి, రాణిమాతులున్
వేడుకఁ బెండ్లియాడి పృథి ♦ వీపరిపాలన కర్హులైదివిం
జూడఁగ నేగె, యార్క్‌నకు ♦ సూనులు గల్గమిఁ జూచి ఖిన్నుఁడై
మూఁడవజార్జి పెండ్లిఁదన ♦ పుత్రులకిర్వుర కాచరించినన్.

క. విలియమునకుఁ బుత్రోదయ
ము లేదు, కెంటుప్రభుండు ♦ మోదము నందన్
విలసిల్లునతని భార్యా
తిలకముగర్భమున రాజ్ఞి ♦ దీపించె ధరన్ 6

## : జ న న ము :

మ. శుభ మాలగ్నము, మేషమందుఁ గుజుఁడున్ ♦ శుక్రుండు, లగ్నంబునం
బ్రిథతో సూర్యబుధుల్ ద్వితీయమున ని ♦ ల్వన్, గేతువష్ఠంబునన్



విభవై కాదశమందు సోమగురు లు ♦ ర్వన్ ద్వాదశస్థాన స
ద్విభువై రాహుశనుల్ దగన్ శతభిషా ♦ ఖ్యన్ జతుర్థంబునన్.

క. విక్రమవైశాఖబహుళ
శుక్రసువాసరచతుర్థి ♦ సుతమై భూమీ
చక్రంబుఁ బ్రోవ రవిబిం
బక్రమమున నుదవె వేకు ♦ వన్ బుధు లెన్నన్. 8

క. ధారుణి నేకాదశమున
నేరికి గురుచంద్రయోగ ♦ మెనసెను మున్నా
శ్రీరామభద్రునకు నేఁ
డీ రాజ్ఞికి చక్రవర్తు ♦ లెలమిం గొలువన్. 9

## : నా మ క ర ణ ము :

గీ. అన్నదమ్ముల నధికగు ♦ ణాఢ్యుఁ డనఁగఁ
బరఁగు నెడ్వర్డుసుతనామ ♦ కరణ మిచ్చె
నల్బరషియావిభుని పేరు ♦ తల్లిపేరు
నలగుజాండ్రినావిక్టోరి ♦ యా యటంచు. 10

## : బా ల్య ద శ :

శా. కెన్సింగ్టన్ ఘనమందిరస్థలిఁ జెలం ♦ గన్ రాణి లండన్పురిన్
ము న్నేమంబును గోరి నాల్గవనెలన్ ♦ భూమీశ్వరిన్ స్ఫోటకం
బు న్నొక్కం జన దంచు గుర్తు లిడి సం ♦ పూర్ణప్రమోదంబుతో
డ న్సిడ్మౌత్పురి కేగి రాణ్నెలలు నిం ♦ డం దల్లిదండ్రు ల్వెసన్. 11

చ. అచటిమనోహరస్థలము ♦ లల్లన రాణికి దాది చూపుచో
గిచకిచలాడుపిట్టల నొ ♦ గిన్ బొరిపుచ్చఁ గిరాతుఁడేయ ను

క్కచెనఁటి సాయకం బవియఁ ♦ గా నొకగండము తప్పెఁ దప్పు గా
చి చను మనెం గిరాతుని వి ♦ శేషదయాళుఁడు కెంటు సన్మతిన్. 12

గీ. ప్రేమ నెడ్వర్డు తనసుతం ♦ బెనుచుకొనుచు
నెనిమిదినెలలు సుఖముండి ♦ యేగె దివికి
వెస లియోపాల్డు వీతెంచి ♦ ప్రేమ మీఱ
రాణి పుట్టినయింటఁ ది ♦ రముగఁ బెనిచె. 13

చ. కలిగినసోదరాత్మజనుఁ ♦ గన్నులఁ జూడఁగ యార్కు వచ్చినన్
గిలకిల నవ్వి తండ్రి యని ♦ కేరుచుఁ జేతులు సాఁచె రాణి క
న్నులకలవర్యెఁ దండ్రి యని ♦ నొచ్చిరనెమ్మదితోడ నాతఁడుం
బలుగతులం బ్రియం బొదవ ♦ బాలికఁ బెంచుచు నుండె నిచ్చలున్. 14

ఉ. చల్లనిగాడ్పు వీచు నని ♦ చక్కనిగుఱ్ఱపుబండిమీఁదఁ దా
మెల్లనఁ ద్రిప్పుచుండఁ దఱి ♦ మెన్ శునకం బది గాంచి భీతిచే
నెల్లర మట్టుకొంచు వడి ♦ నేగెఁ దురంగము బండిగాలులోఁ
దల్లడ మొంది రాణి వడె ♦ దగ్గఱిసైనికుఁ డెత్తె నత్తఱిన్. 15

మ. తగురీతిన్ జననీనియోగమున వి ♦ ద్యాబుద్ధులం గాంచి వే
డ్కఁగ డేవి స్సనుసద్గురూత్తముని శి ♦ క్షన్ జ్ఞానముం జెంది చ
క్కఁగ సంరక్షణకర్త యైనలెహిజన్ ♦ గారాముతోఁ బెంప స
ద్గుణోద్భాసితయై పొగడ్తఁ గనియెన్ ♦ విక్టోర్య బాల్యంబునన్. 16

సీ. ఆదాయమునకంటె ♦ నధికవ్యయము కూడ
దనుగురువులమాట ♦ ననుసరించి
నెల కొకసారి బొ ♦ మ్మలు మొదల్గానుటకై
తన కిచ్చునర్థంబుఁ ♦ దగినరీతి
నుపయోగ మొనరించు ♦ చుండుబీదలయందు
దయఁజూపుచుండు స ♦ త్యమె వచించు



నంగడి నొకవృద్ధుఁ ♦ డొకటి కోర్వంగ
లే నని యేడ్వంగఁ ♦ దాను గొనిన
బొమ్మ తాకట్టు వెట్టి యా ♦ సొమ్ము దెచ్చి
ధర్మ మొనరింప రాణికై ♦ తనరు మము
బ్రతికిరి నటంచు వాఁ డేగె ♦ బాలికయును
దల్లిచెంతకు వచ్చె సం ♦ తస మెసంగ. 17

క. ముదుసలిదీవన తల్లికి
ముదంబుతోఁ దెల్పి యర్థ ♦ మును వినఁగోరన్
మది మెచ్చి యంబ దెల్పక
సుదతికి నీతులను నేర్పఁ ♦ జొచ్చె సతతమున్. 18

సీ. ఎనిమిదిగంటలకై ♦ నను భోజనపువేళ
పిదప వాహ్యాళికై ♦ వెడలు వేళ
పదిమొదల్పదిరెండు ♦ పాఠంబులకు వేళ
యదిమొదలాటల ♦ కైనవేళ
రెండింటికి భుజించి ♦ యుండఁదగినవేళ
తరువాతఁ బాఠచిం ♦ తనపువేళ
నాల్గైన స్వారికై ♦ నడువఁదగినవేళ
వెనుక పూవులతోటఁ ♦ గనెడువేళ
పుష్పలతలకు నీళ్ళను ♦ బోయువేళ
యశ్వ మెక్కి వీథులసారు ♦ నరయువేళ
తల్లితోఁ గ్రమ్మఱ భుజింపఁ ♦ దగినవేళ
నిద్దురకు వేళ విధియించె ♦ నెమ్మిఁ దల్లి. 19

క. కడు భయభక్తులతోఁ గ
ట్టడిగా విద్యలను గఱచె ♦ డాక్టరు డేవిస్

కడ నాబేర్నస్ లెహిజర్
కడర్ జనని చెంతఁ గడమ ♦ కాలముఁ గడపుర్. 20

గీ. జర్మనీ, ఫ్రెంచి, లాటిను ♦ ధర్మశాస్త్ర
వృత్త, గణితప్రకృతిశాస్త్ర ♦ నృత్తగీత
కళల, విలువిద్యఁ, జిత్రలేఖన, స్వదేశ
భాషలందుఁ బ్రవీణయై ♦ ప్రబలె రాణి. 21

క. ఆరోగ్యంబునుఁ జదువును
గోరి లియోపాల్డు మేన ♦ గోడలి సేమం
బారయుచు నన్నగారి కు
మారుని విద్యాభివృద్ధి ♦ మన్నన చేయుర్. 22

మ. అతఁడా బాలుని సద్గుణాళి, ఘన విద్యాకౌశలంబుం, బ్రస
న్నతయుర్, రూపము, గాంచి నెమ్మనములోన న్మెచ్చి, విక్టోరియా
పతియైనం దగుఁగాక రిత్తవిడువర్ భావ్యంబె ? యీయిద్దఱర్
జతగూర్పం దగు రత్నకాంచనల ♦ సత్సాంగత్యమ బ్లొనన్. 23

క. ఇది తండ్రివైపువారికి
మది నిష్టములేదు యార్కు ♦ మన్ననతో నె
న్మిదియేండ్ల దనుకఁ దాఁ బెం
చి దివంబునకేగె రాణి ♦ చింతిలు చుండర్. 24

ఉ. తాతయుఁ, దండ్రి, పోయిన విధంబు నెఱుంగదు పెద్దతండ్రిపైఁ
బ్రీతిని బుష్పగుచ్ఛ మమరించి దినంబు నొసంగు నట్లె తాఁ
జేతికి నిచ్చినన్గొని విశేష ముదంబును జూపె రాణి కా
ఖ్యాతలనాథుఁ బాసిన విచారము దుస్సహమయ్యె నామెకున్. 25

గీ. ఎడిలెయిడ్ దేవి పుత్రిక ♦ లిరువు రేగఁ
గన్నబిడ్డకైవడిఁ బెంచెఁ ♦ జిన్నరాణి



మఱఁదికూఁతురను నసూయ ♦ నెఱుఁగ దామె
సాధ్వులనఁగ నిట్లుండంగఁ ♦ జనదె భువిని. 26

చ. తెలివియు, విద్యయుర్, ధనము ♦ ధీబలముర్, సదసద్వివేకముర్
బలము, యశస్సు, సంపద, సుభాషణము, న్విభవంబు, రూపముం
జెలిమియు, హర్షముర్, శుభ విశేషము లొడ్లను జెంద బుద్ధిహీ
నులు గని యోర్వనేరరు వినోదముగాంతురు సద్గుణాన్వితుల్. 27

చ. విలియము సోదరాత్మజకుఁ బ్ర ♦ ధ్వనొసంగఁ దలంచి బాలికా
తిలకము పిన్నదౌటను సుధీవరులౌనన రాజశాసనం
బలవడజేసె నావిషయ ♦ మామెఱుఁ దెల్పఁ దలంచి పెద్దవా
రలిడిన లేఖ యొత్తమున ♦ రాణి గనుంగొనె నాత్మ వైఖరిన్. 28

సీ. రాజ్యంబునకు నీవు ♦ రాఁగలవని కమ్మ
వ్రాయుంగఁ బడె నేమి ♦ వార్త యొక్కొ
ఐశ్వర్యమునకంటె ♦ నధికమౌ నత్తర
వాదిత్వభారంబు ♦ మోదమొక్కొ
పరమ ధర్మాధర్మ ♦ పద్ధతులెఱింగి తీ
ర్పొనరించునట్టి నేర్పొదవునొక్కొ
సత్ప్రవర్తనచేఁ బ్రజారక్షణ మొనర్చు
నను పేరు నను బోఁటి ♦ కబ్బునొక్కొ
యనుచు రాణి యాలోచింప ♦ నామెతల్లి
వేల్సు, నింగ్లాండు, దేశము ♦ ల్వేడ్కఁ జూపి
వైటుద్వీపంపుఁ నూరుపు ♦ నీటిమీఁద
నేగివచ్చుచో గాడుపు ♦ లెక్కువయ్యె. 29

చ. అల లధికంబుగాఁ దొడఁగె ♦ నట్టిటు లూఁగఁ దొడంగె, నోడ జ
ల్లులు వడిగాఁ దొడంగెఁ, బవ ♦ లుర్ గని పెంచెను రేయియై, కడు

న్మైలనువఁ గర్ణధారుఁడు స ♦ మీరణుఁడో యన రాణి తోడుతం
దొలఁగె ఫెళుక్కునన్ విఱిగి ♦ తుండెములై పడెనోడకొయ్యయున్. 30

గీ. కర్ణధారుఁడు సౌందర్య ♦ పూర్ణకృపను
ప్రాణములఁగాచెనంచును ♦ రాణిదెలిసి
యాపురనియేడ్చి ప్రణమిల్లె ♦ నమితభక్తి
నిల్లుచేరిరి పిమ్మట ♦ నింపుమీఱ. 31

క. ముచ్చటఁ గోబర్గుప్రభు
మచ్చిక కొమరులిరువురు స ♦ మంచితలీలన్
వచ్చిరి కెన్సింగ్టన్ పురి
నచ్చటచటగల్గు వింత ♦ లారయు కోర్కెన్. 32

క. రూప వయో వర గుణ వి
ద్యాపూర్ణుం డాలుబర్టు ♦ తద్దయుఁ బ్రీతిన్
రూపవయోవరగుణవి
ద్యాపూర్ణను మేనయత్త ♦ తనయను గాంచెన్. 33

ఉ. ఒండొరు లిట్లు ప్రీతి సుఖ ♦ ముండుట నాలుగువారము ల్చనెన్
మండలనాథపుత్త్రికలు ♦ మన్నన లందిపురంబుఁజేరి రి
ట్లుండఁగ రాజ్ఞి జన్మదిన ♦ మొప్పుగ వచ్చుటఁ జేసి హెచ్చుగాఁ
బండువుఁజేసి రామె కగు ♦ బాల్యదశం బరిపూర్తిఁ జేయుచున్. 34

మ. శరణు శరణు దేవా ♦ శశ్వదానంద భావా
సురమునినుత ధీరా ♦ శుద్ధవేదాంత సారా
నిరుపమ శుభనామా ♦ నిత్య సత్యాభిరామా
నిరతిశయ మహాత్మా ♦ నిశ్చలాత్మా చిదాత్మా. 35

ప్రథమభాగము సమాప్తము.

---



## రెండవ భాగము.

క. శ్రీరుచిరగుణగణా యవ
ధారు మహీరాజ్యగరిమఁ ♦ దాల్పఁదగిన వి
ద్యారాశి యగుచు విక్టో
ర్యారాజ్ఞి చెలంగు చుండెఁ ♦ నార్యవినుతయై. 36

### సింహాసనాధిరోహణము.

సీ. విలియము దురవస్థ ♦ దెలుప విండ్సరురాజ
భవనమునుండి రా ♦ జవరులైన
కాంటర్బరీగారి ♦ వెంట కానింఘాము
గారును శ్రీరాణి ♦ గారి కడకు
వచ్చి ప్రొద్దుటివేళ ♦ వాత్రవ్వ నెడిలెయిడ్
ప్రభ్వికి నోదార్చ ♦ వ్రాసి యంపె
గన్నీటితోఁ దల్లి ♦ కడనుండ మంత్రి మెల్
బోర్న్ ప్రభువు రాణి ♦ గారి దర్శ
నమునకై వచ్చి విజ్ఞాప ♦ నము నొనర్చెఁ
బదునొకండుగంటలకు స ♦ భాస్థలమున
జరుగు నాంతర్య సభ మీ వి ♦ జయముగోరి
ప్రభ్వి దయచేయవలె నభి ♦ ప్రాయమనుచు. 37

ఉ. సన్నపు నల్ల వల్వలు వి ♦ చారము దెల్ప ధరించి వచ్చి రా
కన్నియ పిన్నదండ్రులతి ♦ గౌరవమొప్ప నెదుర్కొనం గడు
న్మన్ననఁజేసి నమ్రతగ ♦ నంబడఁ బీఠము స్వీకరించి వి
ద్వన్నుత సుస్వరంబున ను ♦ దాత్తవచోరచనా ప్రవీణయై. 38

### వాగ్దానములు.

సీ. ప్రభువైన పెదతండ్రిఁ ♦ బాపిన కష్టము
త్యున్నత భూభరం ♦ బొప్పగించె

నీ పిన్న వయసులో ♦ నీమహాకార్య మి
ట్లా కస్మికంబుగ ♦ నరయనయ్యెఁ
బరమేశ్వరుఁడు దయా ♦ పరిపూర్ణుఁడై ప్రజా
క్షేమంబు బొసంగి రక్షించుఁగాత
త్రికరణశుద్ధిగా ♦ దేశాభిమానంబు
కలవని మమ్మాలుఁ ♦ బలుకుదాన
ధర్మమార్గంబుఁ దప్పక ♦ తనరుదాన
దేశమర్యాద లరసి వర్తించుదానఁ
బ్రజల సౌఖ్యంబునకుఁ జాటు ♦ పడెడిదాన
నని చదివి యామె కూర్చుండె ♦ వినయ మెసఁగ. 39

క. మును కంబర్లాండు ప్రభు
పును స స్సెక్సు ప్రభువును ♦ భూమీశ్వరికిన్
వినయమున మ్రొక్కి గౌరవ
మును గాంచిరి యన్నగారి ♦ పుత్రికచేతన్. 40

గీ. ఈ కరణి నామె రాజ్యభా ♦ రైకధీశ
దాల్చి గర్వవిహీనయై ♦ తనరు చుండె
రాజ్యమునకు వచ్చిన మాట ప్రజ లెఱుంగ
వలయునని భేరి మొర యించి ♦ పలికి రిట్లు. 41

క. పెదతండ్రి విలియమునకుం
బదంపడి సమస్త సుగుణ ♦ భాసితయగు నా
పదునెనిమిదేండ్ల రాణికి
ముదంబుతో రాజ్య భారము నిడి రనుచున్. 42

చ. ప్రకటన మెల్లరున్వని సభాస్థలి కేగెడిరాణిగారివే
డుకఁ గన సౌధరాజిని గడున్మద మొప్పఁగ నిండ్ల వీథి వీ



ధికి మొగమై భుజిం బ్రిబలి ♦ దిక్సముదాయము మాఱుమ్రోయ రా
జ్ఞికి జయమంచుఁ బల్కు ధర♦ణీతలనాయిక వచ్చెఁ జెచ్చెరన్. 43

ఉ. అత్తఱి గౌరవార్హ మగు ♦ నట్టిశతఘ్నులు వాద్యఘోషముల్
చిత్తము లుల్లసిల్లఁగ వ♦చించుశుభోక్తులు నింగి ముట్ట న
త్యుత్తమ మైనరాణికి మ♦హోత్సవమున్ జరిపించి రామె మో
మెత్తక ఖిన్నయై జనని ♦ కిట్లను నుత్సవ మైనపిమ్మటన్. 44

మ. జననీ నిక్కము దెల్పునీతనయ రా♦జ్యం బేలుసామర్థ్యముం
గనునా సర్వజనానురంజనుఁడు స♦త్కారుణ్యముం జూపునా?
ఘనమానుత్సవ మాతఱిన్ జనులు వే♦డ్కం జూచుచున్ రాణిగా
రని రమ్మాటకు నర్థ మేమి యని నె♦య్యం బొప్పఁ బ్రార్థించినన్. 45

చ. ఎలనగ వంకురించుటయు♦నింతిఁ గనుంగొని తల్లి బాలికా
తిలకమ! పిన్న పాటను మ♦దిం దిగులొందితి వింతెగాక నేఁ
దెలిపెడి దేమి పల్వురు ను♦తింప మహీభరణైకదీక్షతో
నిలిచితి వీవు నిక్కముగ ♦ నీశ్వరమేశుఁడు ప్రోచుగాకనిన్. 46

ఉ. ఈగతి రాణిగారు మది ♦ నించుక ధైర్యము నూని యీశ్వరున్
బాగుగ సంస్మరించి కడు ♦ భక్తిఁ బ్రణామ మొనర్చి యోమహా
భాగ! మహీతలంబుఁ బరి ♦ పాలన చేసెడి శక్తి నిచ్చి ర
క్షాగరిమాఢ్య! నన్నుఁ గృపఁ ♦ గావగదే యని కోరె నెమ్మదిన్. 47

క. హానోవరు రాజ్యమునకుఁ
దా నేలికసాని యయ్యెఁ ♦ దద్దేశస్థుల్
స్త్రీనాయికఁగా నొల్లరు
గానన్ రాజుగ నొనర్చెఁ ♦ గంబర్లెండున్. 48

క. నిలువకుఁ దనపరివారం
బుల వేతనములకు మఱియు ♦ భోజనవస్త్రా

దుఃఖం దక్కినధర్మా
దుఃఖం బరిమితధనంబుఁ ♦ దొలుత నిడఁబడెన్. 49

ఆ. వె. సైనికునకు మరణ ♦ శాసనము విధించి
సంతకమున కిచ్చె ♦ సచివుఁ డొకఁడు
రాణిగారు ప్రేమ ♦ రంజిల్లవానికిఁ
బ్రాణదాన మిచ్చెఁ ♦ బ్రజలు పొగడ. 50

శా. ధీరుం డైనప్రధానమంత్రి కడుభ ♦ క్తిం దెల్పువాక్యాళి నిం
డారన్ యోజనఁ జేసి కార్యసరణిన్ ♦ న్యాయంబు వీక్షించుచున్
శ్రీ రంజిల్లఁగ రాణిగారు ప్రజకున్ ♦ సేమంబె కావింప మె
ల్పారన్ రాజులు పల్వు రైన నాకరా♦ట్పుత్రీసముల్ గా రనెన్. 51

క. ఒకరాజశాసనము సం
తకమునకుఁ బ్రధానమంత్రి ♦ దగ్గఱ నిడఁ దృ
ప్తికరంబుగ లే దని సం
తకంబు నిడ దయ్యె మంత్రి ♦ తతి వెఱఁగందన్. 52

ప ట్టా భి షే కో త్స వ ము .

సీ. ఈరీతి రాజ్యంబు ♦ నేఁడెల్లఁ బాలింపఁ
బట్టాభిషేకోత్స♦వంబు జరిగెఁ
బగలు శతఘ్నులి♦ర్వదొకటి కాల్పఁబ
డాక మెత్తిరి వేడ్క ♦ రాకుమారి
వడిచె బక్కింఘాము ♦ నగరు వెల్వడి యష్ట
తురగరథం బెక్కి ♦ స్తుతు లెసంగ
వెస్టుమిన్‌స్ట రనుకో♦వెలఁ జేర నిన్నూటి
కాళప్రవేశార్హప♦త్రికగ నిడిరి



సుమతి కాంటర్బెరీ కిరీ♦టము నొసంగె
జయజయనినాదములు మ్రోసె ♦ సకలదిశల
హర్షకరతాళనాదంబు♦లవనిఁ జెలఁగె
నీశ్వరుఁడుప్రోచునను వాక్కు ♦ లెలమివెలిసె. 53

క వి రా జ వి రా జి త ము .

నరవరు లట్టితఱిన్ ప్రభుభక్తిఁ బ్ర♦ణామ మొనర్చి మహీశ్వరిమేల్
కరమును ముట్టి ప్రమాణ మొనర్చిరి ♦ గౌరవ మొప్ప సభాసదు లొ
క్కరొకరె వచ్చి క్రమంబుగ మ్రొక్కి ప్ర♦కాశముగాఁ ప్రభుభక్తి నిరం
తరమును బాయక వర్తిలువారము ♦ దైవము తోడని పల్కి రొగిన్. 54

చ. మతిగలమంత్రిపుంగవు ల♦మర్చినశాసనరాజమున్ జన
ప్రతినిధిసంఘమందుఁ గల ♦ పల్వుర కిష్టములేమిఁ జెల్లలే
దు తనమతంబు సాగమికిఁ ♦ దొందఱ నొంది మదిం బ్రధాని మం
త్రిత విడిపోయె "పీలు" దొర ♦ ధీరుఁడు తత్పదమందు నిల్వఁగన్.

సీ. ఘన మగుపార్లమెం♦టనుసభన్ దక్షులై
రెండుపక్షములవా ♦ రుండువారు
స్థితిపాలకు లని వృద్ధి♦కరణపరులని
వీరిమతంబులు ♦ వేఱువేఱు
మొదటిపక్షమువారు ♦ మునుపటివిషయముల్
మార్పరాదనునట్టి ♦ మాటవారు
కడమపక్షమువారు ♦ కాలానుసరణిగా
మార్పవచ్చుననెడి ♦ మాటవారు
కార్యము జనప్రతినిధిసం♦ఘమున నేరి
సంఖ్య హెచ్చొ వా రొనరింత్రు ♦ సచివు లగుచుఁ

దక్కొరులు ప్రతిపక్షులై ♦ తనరుచుండ్రి
మఱియు దేశాభిమానులై ♦ వఱలుచుండ్రి. 56

క. ఈపదవి నెవరు గాంతురొ
యాపక్షప్రభులభార్య ♦ లగుకొందఱు రా
జ్ఞీపరివారంబులుగా
దీపింతురు గౌరవప్ర♦దీపిక లగుచున్. 57

గీ. ప్రీతిమీఱ స్త్రాబర్టు ♦ పీలుదొర ప్ర
ధానమంత్రిపదంబునఁ ♦ దనరుచుండి
పరిజనుల మార్పవలయు నో♦ప్రభ్వియనుచు
రాణిగారికి విజ్ఞప్తి ♦ వ్రాసి యంపె. 58

చ. అది గని రాణిగారు మది ♦ నాగ్రహ మూనఁ బ్రధాను లేగి ప
ట్టుదలగ విన్నవించిరి క♦డున్ దృఢనిశ్చయ మొప్ప నామె వ
ల్వ దనియె నిట్లు వీరికి వి♦వాదము మెండుగ నయ్యె గౌరవా
స్పదపరివార మొక్కరియె ♦ చాలును మార్పఁగ నంచుఁ దెల్పమిన్. 59

సీ. శ్రీరాణిగారు మె♦ల్బోర్న్ ప్రభువున కి
వ్వార్త నెఱింగింప ♦ వలయు ననుచు
మతిచెడి శాంతి నే♦మఱి యుండలేదు నే
దృఢనిశ్చయమున వ♦ర్తించుదానఁ
బరిచారికలను మా♦ర్పవలయు నని మంత్రి
వరులు మూర్ఖపుఁబట్టుఁ ♦ బట్టినారు
పిదప సేవకురాండ్రఁ ♦ బిమ్మట సైరంధ్రు
లను దీసి వేయు మం♦చనరె వాండ్రు
నన్ను పసిపిల్లవలె నెంచి ♦ నవ్వులాట
బట్టుచున్నారు నేడు నిశ్చయముగాను



వీరి కింగ్లాండురాణినన ♦ పేరు దెల్పు
దాన నని మైత్రి మెఱయ ను♦త్తరము వ్రాసె. 60

శా. ధైర్యాలంకృతు లైనమంత్రులు యథా♦ర్థంబున్ నివేదింప వి
క్టోర్యారాజ్ఞియు సమ్మతించితగు నీ♦డున్ జోడుగా రాజస
త్కార్యాలోచన దెల్పఁజాలునవఘున్ ♦ గల్యాణమై యీయసా
కర్యంబుల్ దొలగింతుఁగాక యనుచుం ♦ గాంక్షించుచుండెన్ మదిన్.

క. అత్తఱి నాల్బర్టుప్రభుఁ
డుత్తమగుణజాలభూషి ♦ తోర్వీశ్వరికిం
జిత్తము రంజిల్లఁగ నొక
యుత్తరమును వ్రాసి యంపె ♦ నుత్సుకుఁ డగుచున్. 62

సీ. ఈయిరువురి పెండ్లి♦ సేయ లియోపాల్డు
నతనిమిత్రుఁడు నాత్మ ♦ నలరుచుండ
నన్నతోఁ గ్రమ్మఱ ♦ నాల్బర్టు వేడ్క నిం
గ్లండున కేతెంచె ♦ గౌరవమున
రూపగుణాఢ్యుఁడౌ ♦ భూపాలసుతుఁ గాంచి
పరిణయం బగుకోర్కె ♦ ప్రభ్వికొదవె
నారీతి నెఱిఁగి స్టా♦క్మారులియోపాల్డు
మొదలగువారు స♦మ్మోదితులైరి
దీనిఁ బార్లమెంటునుసభం ♦ దెలుపవలయు
నట్టిసభయగులోపల ♦ నభిమతంబు
ప్రకటన మొనర్ప సభ మంత్రివరులు చేయఁ
బురుషు లెనుబదిమంది చే♦రిరి వినంగ. 63

చ. సవినయభంగిఁ గేల్వడక ♦ సభ్యులు వింతగఁ జూడ నాసభా
భవనము నందు నిల్చి తన ♦ భావముఁ దెల్పి త్రపానతాస్యయై

యవలకుఁ బోవుచోఁ బ్రకట♦నార్థము బల్కి వేఁదుమంత్రి క
య్యువతి విన్రమయాచుఁ దల♦యూఁచి గృహమ్మున కేగెనొయ్యనన్. 64

## వి వా హ ము.

క. అమ్మహనీయోత్సవమున్
నెమ్మిఁ గనుంగొనఁగ బంధు♦ నివహము శుభల
గ్నమ్మున సన్నిహితంబై
సమ్మోద మొనర్చుచుండె♦ సర్వజనులకున్. 65

ఉ. భేరులు వాద్యభేదములు ♦పెల్లుగ మ్రోయ శతఘ్నినాదముల్
ధారుణి మార్మ్రోయఁగ సు♦వార్తజయోక్తులు నింగిముట్టఁగన్
బారులు దీర్చి రాజపరి♦వారము పార్శ్వములం జెలంగఁగన్
జేరిరి తన్మతాలయము ♦ చిత్తము లుల్లసిలన్ వధూవరుల్. 66

సీ. ఆసమయమున మం♦తాచార్యులకు ధర్మ
సందేహ మొక్కటి ♦ సంభవించె
వధువు మహారాజ్ఞి ♦ వరుఁడు విధేయుఁడౌ
ప్రకృతివర్గములోని ♦ వాఁడు నేఁడు
పాణిగ్రహణవేళఁ ♦ బతితో సకలవిధ
ముల లోబడుదునంచు ♦ బలుకవలయుఁ
బ్రభుత నెఱపునట్టి ♦ రాణిఁ బ్రజలలో నొ
కనికి నీరీతిగా ♦ ననుటయెట్లొ
యని గుజగుజలు పోయి రా♦ణిని గనుఁగొని
ధైర్యమూని వృద్ధుఁ డగు నా♦చార్యవరుఁడు
నేవిధేయురాల ననుట ♦ దేవి నేఁడు
విహువ నభిమతమాయని ♦ యడుగుటయును. 67



శా. ఆవాక్యంబున కామె నొచ్చుకొని యో♦యాచార్య! మీశాస్త్రమం
దేవాక్యంబును వీడవల్వ దనియే ♦ యీనాయభీష్టంబు నే
సేవింతుం బతి దైవమట్లనియె స♦స్నేహప్రభుం డత్తఱిన్
గావించెన్ దనయన్నగారిసుతఁ గ♦న్యాదానముం బ్రేమతోన్. 68

చ. దయనిడి యీవధూవరులఁ ♦ దద్దయుఁ బ్రోవుత మంచు నీశ్వరున్
జయజయనాదముల్ సెలఁగ ♦ సర్వజనుల్ వినుతించి రట్టిచోఁ
బ్రియమున నవ్వధూమణియుఁ ♦ బెండ్లిప్రమాణములన్ యథావిధిన్
భయవినయంబులం బలికె ♦ బంధుజనాళికి మ్రొక్కె భర్తతోన్. 69

క. వారలు విభవముతో శక
టారోహణ మాచరించి ♦ యరిగెడిత్రోవన్
జేరెఁ బ్రజవేడ్కఁ గనుఁగొను
కోరికతోఁ బదునొకండు ♦ క్రోసులదనుకన్. 70

చ. ఒకపదినాళ్ళు నిల్చి తన ♦ యూరిప్రయాణ మొనర్చెతండ్రిఁ జూ
చి కడువిచార మొందు పతి ♦ చిత్తమెఱుంగుటఁ జేసి రాణిగా
రొకదినచర్యపొత్తమున ♦ నుమ్మలికంబుగఁ గొంత వ్రాసి కం
టికిఁ దగు తెప్పరీతి నెగ♦డెం బతిభక్తి ననేక భంగులన్. 71

మ. ఆలకోబర్గువిభుద్వితీయతనయుం ♦ డాల్బర్టు విక్టోరియా
లలనాదేవియె సర్వకాలముల నీ♦శాదేవియై ప్రోవ స
ల్లలితోదారుఁడు ధర్మశీలుఁడయి భూ♦లక్ష్మీపరామర్శచే
నిలవిష్ణుండన నొప్పె శాశ్వతయశో ♦ హేతుప్రభావంబునన్. 72

సీ. అతనికిఁ బార్లమెం ♦ టనుసభ నేఁటేఁట
మూఁడులక్ష లొసంగు ♦ మదల నిడిరి
తమరాష్ట్రసద్గౌర♦వమున కగ్రేసర
త్వము రాణిగారుభ♦ర్తకు నొసఁగిరి

దేశాభిమానినై ♦ దీపించి మనక్షేమ
మును గోరు నని ప్రజల్ ♦ ఘనత నిడిరి
పరిణయవేళ నా♦దరముఁ జూపనియనే
కులు సదభిప్రా♦యముల నొసఁగిరి
మంత్రిరీతి రాజ్యాంగమ♦ర్మముల నెఱిఁగి
ధీరుఁ డగుచుఁ బ్రజాక్షేమ ♦ దృష్టితోడ
సత్యధర్మైకరక్షణా ♦ చార్యుఁడగుచుఁ
బరఁగె నృప యౌవనంగనా♦ల్బర్టుప్రభుఁడు. 73

క. తొలిచూలి నాల్గుమాసం
బు లైన శ్రీరాణిగారు ♦ పుష్పలతోఁటం
దిలకింప భర్తతోడం
గలిసి మహావిభవ మొప్పఁ♦గా వెడలుటయున్. 74

సీ. బండికి ముఁదుగా ♦ నుండిరి గుఱ్ఱంపు
రవుతు లిర్వురు భక్తి ♦ రాజిలంగ
నశ్వపాలకు లిర్వు ♦ రాబండివెన్కప్ర
క్క నడుచుచుండిరి♦ గౌరవముగ
నొకగుట్టదరి రాజ♦శకటు మేఁగఁగ నాఱు
గంటలవేళ నొ♦క్కఁడు కడంగి
యాగ్నేయ మొక కేల ♦ నందిమహారాజ్ఞి
గారిని గుఱిచేసి ♦ కాల్చుటయును
దెలిసి యాల్బర్టు భార్యను ♦ దొలఁగఁద్రోసె
మఱియుఁ గుఱిఁజూచి కాల్చి య♦మ్మొఱకువాఁడు
పట్టువడియె నారక్షక♦భటులచేత
నట్టిఘాతుకుఁ డెడ్వర్డు ♦ యాక్సుఫోర్డు. 75



ఉ. పిమ్మటఁ గెంటుప్రభ్వి మది ♦ భీతిలునో యని రాణిగారు వే
గమ్మె ప్రయాణమై జననిఁ ♦ గన్గొని యింటికి నేగి ధర్మమా
ర్గమ్మున నాక్సుఫోర్డునకుఁ ♦ బ్రాణము గాచెను ముప్పదేదువ
ర్షమ్ములు నిండునట్లు చెఱ♦సాల నిడంబడి వాఁడు పిమ్మటన్. 76

క. ద్వీపాంతర వాస్తవ్యుల
ప్రాపగు నాస్ట్రేలియాకుఁ ♦ బంపఁబడెను నీ
కీపాపబుద్ధి యేలన
నాపేరు భువిన్ స్థిరముగ ♦ నాటుట కనియెన్. 77

గీ. ప్రథమగర్భము దాలిచి ♦ ప్రజలు రాణి
గారిపినతండ్రులకు లేని ♦ గౌరవంబు
కలిగి యాంతరంగికసభ ♦ నిలుపఁబడియె
నామెభర్త యాల్బర్టు గు♦ణాఢ్యుఁ డగుట. 78

## స ం తా న ము .

క. విదిత మగు రాజ్యలక్ష్మి
పదస్థురా లయినరాణి ♦ పరిణయమగు తొ
మ్మిది నెలలపయిఁ బదునొకం
డుదినములకుఁ బుత్రికం గ♦డున్ గృపం గాంచెన్. 79

క. ఏఁడైనఁ బెండ్లిపండువు
మూఁడు నెలలబాలతోడ ♦ ముద్దుగ జరిగెన్
నాఁడె సుతనామకరణపు
వేడుకయుం బ్రబలె నూత్న ♦ విధమై తోఁపన్. 80

చ. పదపడి రాణిగారు పరి♦వారము గొల్వఁగ భర్తతో వనం
బుదఱియఁ జొచ్చె నవ్విభుఁడు ♦ భూరిహిమావరణాంబుఖేలనా
స్పదవరపాదుకల్ దొడిగి ♦ సంచరణం బొనరించుచుండి బె
ట్టిదమగు నీటఁ గ్రుంగుడు వ♦డెం బతిప్రాణముఁ గాచె నామెయున్. 81

క. ఆగండము గడిపి శుభ
శ్రీగౌరవ మొప్ప నిల్లు ♦ చేరి సుఖముగాఁ
దాఁ గనినబాలికామణి
బాగుగఁ బెనుచుకొనుచుండెఁ ♦ బాలిడి ప్రేమన్. 82

సీ. ఆబాలికకు వర్ష ♦ మగుటకుఁ బదిరెండు
దినము లుండఁగ నగ్ర ♦ తనయుఁ డొదవె
నతనికి నేఁటిపై ♦ నయిదునెలలపది
యాఱుదినంబుల ♦ కతివపుట్టెఁ
బుత్రికి నేఁటిపై ♦ మూఁడునెలలతొమ్మి
దిదినంబు లేగద్వి♦తీయుఁ డొదవె
నాకొమరునితొమ్మి♦దవమాసమున నిర్వ
దొకదినమ్మున సుపు♦త్రిక జనించెఁ
బడఁతికి నేఁటిపైఁ ♦ బదినెలలగుటకు
నాల్గునాళ్ళుండఁగ ♦ నాతి పుట్టె
బాలకు రెండేడ్ల♦పై నొకనెలమీఁదఁ
బదినాళ్ళకుఁ దృతీయుఁ ♦ డుదయ మొందె
నతనికి మూఁడేఁడు ♦ లగుట కిర్వదినాల్గు
దినము లుండఁ జతుర్థ ♦ తనయుఁ డొదవె
నితనికి నాల్గేండ్ల ♦ యేడుదినంబుల
కంగన పుట్టెఁ బే ♦ ర్లరసి కనుఁడు
(1) ధీరవిక్టోర్య యెడిలెయొడ్ ♦ మేరులూయ్స
(2) నోలి నాల్బర్టు యెడ్వర్డు ♦ (3) నాలి (4) సాల్ఫ్రి
(5) హెలిన (6) లూయి (7) సార్థరులనఁ ♦ జెలఁగుచుండ
నల (8) లియోపాల్డు (9) బీట్రిసు ♦ వెలిసిరిలను. 83



మ. తొలిసూనం డుదయింపఁగా మిగుల సం♦తోషంబుతోఁ దల్లిదం
డ్రులు నాప్తుల్ సెలగం జనావళి భువిం ♦ బ్రోవంగ జన్మించె నం
దలఘుప్రేమ నుతింప నామకరణం ♦ బానాఁటి పెన్ వేడ్కనై
పిలవయ్యెన్ గగనాక్షిలక్షులు నృపశ్రేష్ఠుల్ మదిన్ మెచ్చఁగన్. 84

సీ. అతనికి నార్నెల ♦ లగునంత సాయాహ్న
మున దేవదర్శన ♦ మునకు నేగి
వచ్చుచో మఱునాఁడు ♦ వనమున కేగుచో
నగ్నిబాణము లేసె ♦ నధముఁ డొకఁడు
మొదటిబాణమున ని♦ష్ప్రాదవమి రెండవ
యది గుఱిదప్పుట ♦ నవిసి పోయెఁ
బట్టితెచ్చిరి వీర ♦ భటులు మరణదండ
నమును విధించిరి ♦ న్యాయపతులె
యది వినుచు వాఁడుమూర్ఛితుఁ ♦ డైన నెఱిఁగి
రాణిగారు జాన్ఫ్రాన్సిస్సు ♦ ప్రాణ మిచ్చి
యమితదయతోడ ద్వీపాంత ♦ రమున కనిపెఁ
బ్రజలు జయఘోషములతోడఁ ♦ బ్రస్తుతింప. 85

క. ఆనాఁటిరాత్రి భర్తయుఁ
దానును నాటకము జూచు ♦ తలఁపున నరుగన్
ధీనిధి యని జనులు పొగడఁ
గాను లియోపాల్డు ధైర్య ♦ గరిమకు మెచ్చెన్. 86

క. ఆమఱునాఁ డింకొక్కఁడు
భూమీశ్వరి నేసె వనికిఁ ♦ బోవుతఱిని ని
ష్ప్రేమాత్రంబును బుట్టక
నామెను రక్షించె నైవ ♦ మత్యంతకృపన్. 87

చ. మునుపటి రాజశాసనముఁ ♦ బోనిడి క్రొత్తగ సంస్కరించినన్
జనులు ప్రసన్నులౌదు రని ♦ చక్కఁగఁ దెల్పిరి రాణిగారు మే
లని సచివాగ్రిణుల్ కడుర♦యంబున నట్లొనరింపఁ బార్లమెం
టనుసభవార లియ్యకొని ♦ రంద రెఱింగిరి నాల్గునాళ్ళలోన్. 88

గీ. మనుజుఁ డెవఁడు రాజద్రోహ♦మును సలిపిన
నమరు నేఁడు వర్షములు ద్వీ♦పాంతరము న
లేక దెబ్బలు ముమ్మాఱు ♦ దాఁకమూఁడు
వర్షములను గారాగృహ ♦ ప్రాప్తినొయని. 89

## శి శు పో ష ణ.

క. నవసంఖ్య నలరుశిశువులు
నవరత్నము లనఁ జెలంగి ♦ నానాజన నే
త్రవినోదంబు లొసఁగ నా
నవనాగరికాగ్రగణ్య ♦ నాయిక పెనిచెన్. 90

ఉ. చక్కఁగఁ బెంపఁజాలుపరి ♦ చారిక లన్నియమించుచుం గడున్
మక్కువమీఱఁ బిల్లలకు ♦ మాటల నేర్పుచు బండిమీఁదుగా
నొక్కొకతోఁటఁ ద్రిప్పుటకు ♦ నొప్పుచు నాటలఁ జూచుచు న్మదిన్
బెక్కుతెఱంగుల న్మనిచి♦పెంచిరి తల్లియుఁ దండ్రి వేడుకన్. 91

ఉ. అంగన చూలు దాలిచిన ♦ యప్పుడు పిల్లలఁ బెంచునాఁడు రా
జ్యాంగవిశేషకార్యముల ♦ నారయ వేదనఁబోల దామెకున్
ముంగలి రాజు లెవ్వరును ♦ భూపరిపాలన మిట్లు చేయరం
చుం గడుపెంపుఁ గాంచి పరి♦శుద్ధయశోనిధి యయ్యె భూస్థలిన్. 92

సీ. అస్బోర్న ననుగొప్ప ♦యారామమును వైటు
ద్వీపంబునన్గొని ♦ దివ్యగృహము
గట్టించి శ్రీరాణి ♦ గారు పిల్లలకిడఁ
బ్రమదవనంబు లే♦ర్పఱిచెఁ దండ్రి



రమణీయ స్వైనయా ♦ శ్రమకుటీరంబును
విహరణస్థలులు వేర్వేఱఁ బరఁగె
నుద్యానవనములో నొక్కొక్కరికిఁ బుష్ప
వనులు కూరలచెట్లు ♦ దనరుచుండె
నిర్మితంబయ్యె నొకచిన్న ♦ కర్మశాల
వంటశాలయు నచ్చోట ♦ వఱలుచుండెఁ
దగినపనిముట్లు ప్రత్యేక ♦ ముగ నొసఁగిరి
బాలికాబాలకనయన ♦ పర్వముగను. 93

గీ. వడ్రఁగివనులు మొదలైన ♦ వాని నేర్చి
యిటికలను గాల్చి గోడల ♦ నెల్లఁ బెట్టి
యాట లాడుచుఁ బసివాండ్రు ♦ కోట గట్టి
తోఁటలను విహరించుచుం♦డురు సతతము. 94

క. తోఁటలఁ గాసెడికూరల
నాటలకై వండి విందు ♦లని తలిదండ్రుల్
మేటిముదమొందఁ బెట్టుచుఁ
బూఁటకు నొకనింత నేర్చి ♦ పొలుతురు బాలల్. 95

క. ముదమున బాల్మోరల్ నా
మదుర్గమున్ శిశువులకు స♦మస్తవిధములన్
మది కింపగు నని స్కాట్లాం
డుదేశమునఁ గొనిరిరా ♦ ట్కుటుంబము కొఱకై. 96

మ. అలఘుర్గస్థితులై ముదం బొదవ బా♦ల్యప్రాభవం బొప్పఁగొం
డలపైఁ బ్రాకుచు జాఱుచున్ దిగుచు గు♦ట్టల్ దాఁకుచున్ వీడుచున్
నెలయేళ్ళన్ వడి దాఁటుచున్ ఫలములం జేకొంచు మేల్పుష్పముల్
పలుమాఱుం గనికోయుచుండ్రు శిశువుల్ ♦ భావంబు లుప్పొంగఁగన్. 97

ఉ. అల్లగిరీంద్రమందుఁ గల ♦ యట్టిదరిద్రుల కర్థ మిచ్చుచుం
బిల్లలపాటల న్వినుచు ♦ వృద్ధుల రోగుల నాదరించుచుం
జల్లనిచూడ్కితోఁ బశులఁ జక్కఁగ మేపఁగ నాజ్ఞ లిచ్చుచుం
దల్లియనం జెలంగె నెలఁ ♦ దల్ సరి యాదురె రాణిగారికిన్. 98

సీ. వేకువ మేల్కాంచు ♦ విభునితోఁ దొమ్మిది
గంటలకు భుజించు ♦ వంటకముల
కొంతసేపు దిరిగి ♦ స్వాంతపనులఁదీర్చి
రెండుగంటలవేళఁ బండులుదిను
మంత్రులతో రాజ్య ♦ తంత్రముల్ నెఱవేర్చు
నైదుగంటలవేళ ♦ యాఱువఱకును
దరువాత భర్తయో ♦ తల్లియో తోడరాన్
బండిపై విహరించు ♦ చుండుగంట
గ్రంథపఠనంబొ గానమో ♦ రమణఁసలిపి
రాత్రి సకుటుంబపరివా ♦ రముగ నామె
యెనిమిదింటికి భోజనం ♦ బొనరఁజేసి
సౌఖ్యముగ నుండుఁ బ్రజలెల్ల ♦ సంస్తుతింప. 99

క. గిరిదుర్గంబుల నాల్బ
ర్టు రమ్యమగు వేఁటలం ది ♦ రుగు రాజ్ఞియుఁ ద
త్పరిసరగిరు లపుడప్పుడు
దిరుగుటయుం గలదు హర్ష ♦ దీప్తహృదయయై. 100

క. కాంతారవిహారమునకు
సంతసమున రాణిగారు ♦ జన నొకబాణం
బంతంతఁ బరపుటను ద్వీ
పాంతరమున కేగె విల్లి♦యమ్ హామిల్టన్.



గీ. ఆర్థరు జనించు నెలలోన ♦ నరిగి చిన్న
తండ్రిఁ గని వచ్చుచుండ న ♦ త్తఱి నొకండు
రాణిగారి మొగంబున ♦ రక్త మొదవఁ
గొట్టి ద్వీపాంతరమునకై ♦ పట్టువడియె. 102

క. పదునెనిమిదివందలయే
బదియునొకఁడు వర్షమందు ♦ బహుచిత్రములై
పొదలెడు సమస్తవస్తువు
లొదవెను లండన్ పురీజ ♦ నోద్యానవనిన్. 103

చ. ప్రకటన చేయఁగాఁబడియెఁ ♦ బల్వుర కీవిషయంబు చక్కఁగన్
సకలవసుంధరావరులు ♦ సందడిగాఁ జనుదెంచి రమ్మహా
ధికజనసంఘముల్ నిలువ ♦ దివ్యసభాభవనంబు గట్టి ర
త్యకలుషరామణీయకము ♦ హావిభవంబున మించి రాజిలన్. 104

మ. పతియున్ బుత్రుఁడు పుత్రికామణియు భూ ♦ పాలాగ్రణుల్ దోడరాన్
కూతులున్ బంధుజనంబులున్ ముదముతో ♦ నేతెంచుచుండన్ జవ
ప్రతతుల్ దిక్కులు పిక్కటిల్ల నడువన్ ♦ బ్రఖ్యాతి దీపింప నీ
క్షితిభారంబు వహించురాణి వెడలెన్ ♦ జిత్రంబు వీక్షింపఁగన్. 105

మ. సభలో నిర్వదివేలసంఖ్య మఱియున్ ♦ సంఘంబుగాఁ దోటలో
శుభలీలాకృతి నేడులక్షలమను ♦ ష్యుల్ నిల్చి గాంచన్ మహీ
విభులం గూడి ద్విషష్టిలక్షలజనుల్ ♦ వీక్షించి రేకంబుగా
విభవం బద్భుతమైదుమాసములపైఁ ♦ బ్రీతిన్ పదేనాతిఘన్. 106

క. ఇది యాల్బర్టు ప్రేరిత
ము దీనికిన్ రెండువిషయ ♦ ములు వాణిజ్యం
బౌదవు నభివృద్ధియై రా
జదర్శనం బైకమత్య ♦ జనకంబె యగున్. 107

క. పదునెనిమిదివందలయే
బదిరెండవయేట న్యాయ ♦ వాది యొకండి
ర్వదియైదులక్షలధనం
బొదవించెను రాణిగారి ♦ కొకపత్త్రముచేన్. 108

మ. అమితోత్సాహము లుల్లసిల్లఁ దగువి ♦ ద్యాబుద్ధులున్ రాజధ
ర్మములున్ సర్వమతప్రచారములు స ♦ న్మార్గంబులున్ సర్వధ
ర్మములున్ శాస్త్రములున్ గురూత్తములునే ♦ ర్పన్ దల్లిదండ్రుల్ గనన్
గ్రమశిక్షాపరు లభ్యసించి రలరా ♦ ట్కన్యామణుల్ బాలకుల్. 109

క. పిల్లలు జదివెడుపొత్తము
లెల్లను దాఁ జదివి జూచి ♦ యిడువిక్టోర్యా
వల్లభుఁడు మఱియు నీతుల 110
నుల్లాస ముతోడ నేర్ప ♦ చుండు సతతమున్.

సీ. పదునెనిమిదియేండ్ల ♦ ప్రథమపుత్త్రిని విలి
యమ్ ఫ్రెడరిక్కును ♦ నతని కిడిరి
తండ్రిగారికి నసం ♦ తరమున జర్మనీ
చక్రవర్తిసమాఖ్య ♦ సంఘటించె
నీదంపతులుగాంచి ♦ రెనమండ్రుబిడ్డల
నగ్రజన్ముండు రా ♦ జయ్యె నిప్పు
డతఁడె రెండవవిల్లి ♦ యమనునామమువాఁడు
దేశంబు జర్మనీ ♦ దిగ్విదితము
నలువదియు రెండువర్షముల్ ♦ గలుగునాఁడె
రాణిగారు దౌహిత్రసం ♦ ప్రాప్తిఁ గనిరి
సంపదైశ్వర్యయుక్తప్ర ♦ శస్తిఁ గనియు
గర్వరాహిత్యగౌరవా ♦ గ్రణులు వీరు. 111



సీ. ప్రథమపుత్త్రుం డడం ♦ బర్గునాక్స్ఫోర్డు
నను కేంబ్రిడ్జినా ♦ నొనరుఁబాఠ
శాలఁ జదివె నల ♦ క్షాండ్రామహారాజ్ఞి
డెన్మార్కురాట్కన్య ♦ కన్మదమునఁ
బెండ్లియై యాల్బర్టు ♦ విక్టరనెడిపుత్ర
కుని జార్జి ఫ్రెడరిక్కు ♦ ననెడిపుత్త్రుఁ
గాంచి మువ్వురుపుత్త్రి ♦ కలఁ గాంచె రాణి సత్
పౌత్త్రినిఁగనియెన ♦ ల్వదయిదేండ్ల
కటువెనుకను భరతఖండ ♦ మరసి ప్రజల
గౌరవము గాంచి యువరాజ్య ♦ గరిమఁ గాంచి
కొనియె వేడ్క సండ్రింఘాము ♦ మనిచెఁబనుల
శిల్పిపనులు ధాన్యాదులున్ ♦ నిల్పెఁ బురిని. 112

శా. ఆలండన్ పురియందు నిల్పఁబడుధా ♦ న్యాదుల్ మహాశిల్పవి
ద్యాలావణ్యము గాంచి వర్తకులు త ♦ ద్యాత్రాపారలోలాత్ములై
భూలోకంబున సర్వమానవులు సం ♦ పూర్ణప్రమోదంబుతో
నాలోకింప ధనాఢ్యులై మనెద ర ♦ త్యంతాద్భుతంబొప్పఁగన్. 113

గీ. విద్య నేర్పనుపాధ్యాయు ♦ వెంట నిచ్చి
రోడపైఁ బుత్రులను దిశల్ ♦ చూడ నంపె
నశ్వసేనాధిపతి యగు ♦ నగ్రసుతుఁడు
ప్రీతి నిండియాఁ జూచెఁ గ్లే ♦ రెన్సుప్రభుఁడు. 114

క. యువరాజవర్యునకు రెం
డవపుత్త్రుం డోడనడుపు ♦ టన్ ఘనుఁడగుచున్
భువి యార్కుప్రభుఁడై పు
త్రవరేణ్యునిఁ గనియె బంధు ♦ తతి ముద మొందన్. 115

క. ప్రథముఁడు వేల్సుదేశ
ప్రథితాధిపపథముఁ గాంచి ♦ ప్రబలంగ మనో
రథశిద్ధి గాంచి తగుస
త్పథచారిణి రాణి ధరణిఁ ♦ బాలించెఁ గృపన్. 116

సీ. ఆలిస నెడిద్వితీ ♦ యసుతచిఱుతనాఁడు
వ్యాయామనిరతురా ♦ లనుటె గాని
యమితపరోపకా ♦ రమునకుఁ గంకణం
బును గట్టి యధికకీ ♦ ర్తిని గడించె
హెస్సీప్రభుండు లూ ♦ యీభర్త యయ్యెఁ బి
ల్లల నైదుగురిఁ గాంచి ♦ వెలసె నిలను
దండ్రికి నుపచార ♦ ధర్మంబు నెరవేర్చ
జర్మనీ ఫ్రెంచిదే ♦ శస్థులకును
యుద్ధమున గాయపడుసేన ♦ నుద్ధరించె
దాదులను బెట్టుపెక్కువై ♦ ద్యము లొనర్చి
తనదుపేరు రోగు లెఱుంగు ♦ తలఁపు లేక
సర్వజనకీర్తనీయయై ♦ పర్వె మిగుల. 117

మ. భువి నాల్ఫ్రెడ్డు ద్వితీయుఁ డండ్రు రషియా ♦ భూపాలు మేరీసుతా
ధవుఁడై నావికసైన్యనాథపదవిన్ ♦ దాల్చెన్ విరోధుం డొకం
డు విలోకింపుచు నగ్గి గుండు బరపన్ ♦ డొక్కన్ విమర్శించి శ
స్త్రవిదుల్ గాచిరి నల్వురైరి తనయుల్ ♦ సత్పుత్రియొక్కర్తు గాన్. 118

క. జను లాగస్టన్ బర్గని
యనుదేశాధీశుఁ గ్రిష్టి ♦ యన్ నామమువా
నిని వరియించిన హెలినా
దనసంతానంబు మనిచెఁ ♦ దద్దయుఁ బ్రేమన్. 119



సీ. లూయిసీకన్యక ♦ లోరన్ ప్రభునిభార్య
యయ్యె సంతానంబు ♦ నరయలేదు
ఆర్థర నెడితృతీ ♦ యసుతుఁడు కెన్నాటు
ప్రభువుప్రష్యాదేశ ♦ రాజపుత్రి
లూయిసానువరించి ♦ లోకులు మెచ్చఁ బు
త్రకుఁ గాంచి పుత్రికా ♦ ద్వయముఁ గాంచె
నితఁడె హిందూదేశ ♦ మేతెంచి పిదప బొం
బయిరాజ్యసేనాధి ♦ పతిగ నుండె
నాలుగవవాఁడు తండ్రిని ♦ బోలువాఁడు
పెండ్లి యాడెను హెలినాను ♦ ప్రేమ మీఱఁ
బుత్రికను బుత్రుఁ బడసెను ♦ బుద్ధిశాలి
ప్రబలె నాల్బనీపతిలియో ♦ పాల్డు ధరణి. 120

క. కడసారిపుత్రి బియెట్రిసు
నెడఁబాయక తల్లి యుర్వ ♦ దెనిమిదియేండ్లన్
గడువఁగ బాటెన్ బర్గున
కొడయఁడు హెన్రీకి నెన్ని ♦ యొనరిచెఁ బెండ్లిన్. 121

గీ. అతఁడె యాఫ్రికాసేనాధి ♦ పతిగ నెగడె
సుతుల ముప్వర నొకరుమా ♦ రితను గాంచె
ఘనగుణశ్రేణి రాణికి ♦ మనుమరాండ్రు
మనములను ముప్పదెన్మిది ♦ మందిసంఖ్య. 122

చ. పరిణయమైనయిర్వదొక ♦ వర్షమునన్ బరమోత్సవం బొన
ర్చిరి నృపు లెన్నిచెప్పుకొను ♦ చెల్వునఁ దొమ్మిదిమంది పిల్లలున్
వరుఁడును దాముక్షేమముగ ♦ వర్ధిలుచుండెడిరాణిగారు భా
సురవిభవోన్నతిన్ బ్రబలు ♦ చున్ ధరఁ బ్రోచుచు భూరికీర్తులన్. 123

ఉ. తప్పెను మెండుగండములు ♦ దైవకృపన్ ధరణీశతేశ్వరిన్
జెప్పెడిదేమి కష్టములఁ ♦ జెందుట వర్ణన చేయ నామనం
బొప్పకయుండె నిత్తఱి మ ♦ హోన్నతరాష్ట్రముఁ బ్రోచుముచ్చటల్
జెప్పుకొనంగ సంతసము ♦ జేకురు వీనుల కింపు పుట్టెడున్. 124

పం. పరాత్పరా సమస్తలోకపావనా మహాప్రభూ
నిరామయా మహానుభావ నిర్వికల్పనిశ్చలా
చరాచరప్రభూత హేతుజాతలోకరక్షకా
నిరంతరప్రభాసమాన నిర్గుణా నిరంజనా 125

ద్వితీయభాగము
సమాప్తము.

## తృతీయభాగప్రారంభము.

క. శ్రీరమ్యభక్తజనలో
కారాధ్యా లోకరక్ష ♦ ణా సర్వజ్ఞా
భూరినిగమార్థగమ్యపు
రీరాజ్యాధీశ యవధ ♦ రింపు మహాత్మా! 126

క. శ్రీమహారాజ్ఞిగారిచ ♦ రిత్రమునను
భాషణం బగునామెప్ర ♦ భుత్వదశను
గొన్ని ముఖ్యాంశముల మాత్ర ♦ మెన్నివ్రాసి
పిదప దేశాభివృద్ధిఁదె ♦ ల్పెదను గొంత. 127

క. పదునెనిమిదివందలనలు
బదెన్మిదవయేట భూమి ♦ పాలనమునకై
యొదవె నొకకలతరాజుల
ను దీసి వైచి భువిఁబ్రోవ ♦ ను బ్రజదలఁచుటన్. 128



ఉ. అప్పుడు ఫ్రాన్సుదేశమున ♦ నైనభయంకరదుష్టచేష్టలన్
దప్పక చూచి తద్విభుఁడు ♦ ధర్మసతీయుతుఁడౌచు నాపదల్
దప్పినఁ జాలు నంచుఁ బెడ ♦ దారిని స్మిత్తను మాఱుపేరుతో
నొప్పుచు రాణిగారి దగు ♦ నుజ్జ్వలరాజ్యము జొచ్చెఁ జెచ్చెరన్. 129

క. అది తెలియక మును పామెయు
మది జాలి జనింపమేన ♦ మామ లిరూపా
ట్లు దెలియుటకు నొకజాబును
సదనుగ్రహ మొప్ప వ్రాసెఁ ♦ జక్రనిశైలిన్. 130

గీ. ఫ్రెంచిచక్రవర్తి ♦ భీతి లూయీఫిలి
ప్పనెడిఁవాడు రాజ్య ♦ మునకుభ్రష్టుఁ
డగుచుశరణుచొచ్చె ♦ నమితదయను రాణి
గారు నాదరించి ♦ ఘనత నిడిరి. 131

గీ. ఆస్ట్రియా ప్రష్షియా స్పెయి ♦ ననెడిదేశ
ములు మొదలుగాఁగ బహుదేశ ♦ ములకునిట్లు
జరిగెఁ గాని బెల్జియము దే ♦ శమునలేదు
ప్రజలఁ బ్రోవ లిరూపాట్లు ♦ ప్రభువు గాన. 132

ఉ. యూరపుఖండమండలి మ ♦ హోన్నత రాష్ట్రము లేలురాజులన్
గూరిచి వ్రాయులేఖ్యముల ♦ కున్ దనుభర్తయుఁ గార్యదర్శియున్
నేరిమిఁ జూప రాజ్యములు ♦ నిల్చుట కిర్వదివేలసంఖ్యతో
ధారుణి నొప్పె జాబులు హి ♦ తంబును దెల్పెడిరాణిగారికిన్. 133

సీ. ఇదివఱకొక్కమా ఇంగ్లండునకును ర
ష్యాచక్రవర్తి తా ♦ నరుగుదెంచి
క్రైస్తవులను దురు ♦ ష్కపతి బాధింపఁ జూ
చ్చెననుచు నమ్మకం ♦ బొనరఁ బల్కి

రాణిగా రమితగౌ ♦ రవ మొసంగఁగ సంత
సముమీఱఁగన్ స్వదే ♦ శమున కేగెఁ
బదపడి వచ్చె నాఁ ♦ బర్డిన్ ప్రభువు ప్రధా
నసచివుఁగా నయ్యె ♦ వసరమందుఁ
గపటియై "నికొలస్" దురు ♦ ష్కపతిమీఁది
దండయాత్రాచ్ఛలంబున ♦ నిండియాను
జూరఁగఁ గాన్స్టాంటినోపిల్న ♦ గరమునొడిచి
కృష్ణభూమధ్యవార్ధులరి ♦ గెలువవెడలె. 134

చ. మతిగలరాణిగారు గరి ♦ మంబున యుద్ధము సాటఁ బంచినన్
జతపడి ఫ్రెంచివారలు ది ♦ శాపరిపూరితకీర్తి నొందిరా
యతభుజవీర్యతన్ బ్రిటలు ♦ నారషియాపతిసేనఁ దాఁకుచున్
క్షితిఁ బడ వేసి వీరభట ♦ శేఖరు లత్తఱి గెల్చి రుద్ధతిన్. 135

క. ఘోర మగుయుద్ధమునఁ దన
వారెల్లరు నోడిపోవ ♦ బలయుక్తుండౌ
శ్రీరషియాపతి స్వర్గ
ద్వారము భేదించె వీర ♦ ధర్మ మెసంగన్. 136

గీ. అలశిబాష్టపూల్ యుద్ధంబు ♦ నందునోడి
సంధిజేసి టర్కీనిబాసి ♦ చనిరి వారు
భటులు కడునెచ్చి గాయముల్ ♦ పడినఁ బ్రేమ
నతివ యొక్కర్తు వీరుల ♦ నరసి ప్రోచె. 137

సీ. పొంగి ఫ్లోరెన్సు నై ♦ టింగేలునకు మ్రొక్కి
వీరభటులు రోగ ♦ దూరు లైరి
యటనుండి యామె వ ♦ చ్చుటజూచి స్వప్రజల్
హారిమితో నెదు ♦ ర్కొనిరి వేడ్క



రాణిగా రప్పు డధికగౌ ♦ రవముతోడ
సైనికుల కుపకారంబు ♦ సల్పు నీమె
కై కృతజ్ఞతాసూచక ♦ గౌరవములఁ
దెల్పువజ్రాలపతకంబు ♦ దీసి యిడిరి. 138

గీ. పదునెనిమిదివందలును నే ♦ బదియు నేడు
వర్షములవేళ బంగాళ ♦ భటులచేత
నెచ్చి యింగ్లీషు సేనలు ♦ విచ్చుటయును
ముఖ్యబలము తోడ్పడిత్రుంచె ♦ మూర్ఖజనుల. 139

కం. ఆ "నానాసాహేబును"
గానంబడఁ డయ్యె రాణి ♦ కరుణను బ్రిజకున్
సేనకును బుద్ధి చెప్పుచు
మానిని సదయాత్మ యనఁగ ♦ మన్నన గాంచెన్. 140

## హిందూదేశము వశపఱచుకొనుట.

సీ. క్యానింగుప్రభువును ♦ గౌరవింపుచుఁదన్మ
తమునుస్థాపించును ♦ త్తరము వ్రాసి
హిందూమతార్థమౌ ♦ నీసైనికక్షోభ,
మణఁగినఁ దూర్పిండి ♦ యాను గల్గు
వాణిజ్యసంఘంబు ♦ వారిఁ దొలంగించి
తాము గైకొనినవా ♦ ర్తాప్రకటన
చిత్తుఁడెర్బీప్రభు ♦ చేనంపఁబడుటయుఁ
బ్రథమపత్రికఁజూడఁ ♦ బయనమగుచు
నప్పుడాచిత్తుకాగిత ♦ మామె చదివి
కొన్నియాక్షేపణములను ♦ సన్నిధానుఁ
డైన మాల్మెస్బెరీప్రభు ♦ నరసి తెల్పి
తనప్రధానమంత్రికి సదు ♦ త్తరము వ్రాసె. 141

కం. రాజప్రతినిధియై వి
భ్రాజిష్ణుం డగుప్రధాన ♦ పరిపాలునిచే
భూజను లెఱుంగ హిందూ
రాజావనిఁ బ్రోచుమాట ♦ ప్రకటనమయ్యెన్. 142

ఉ. అప్పుడు హూణరాజ్ఞి స్వమ ♦ తాదరణంబును స్వప్రజాదరం
బొప్ప విధించువాక్యముల ♦ నుల్లము నందిడి భక్తులై ప్రజల్
తప్పక వారివారిమత ♦ ధర్మములన్ విలసిల్లి కొల్వఁగా
గొప్పవిభూతిచేఁ బ్రకృతి ♦ కోమలియై చెలఁగెన్ జగంబునన్. 143

## చక్రవర్తినీ బిరుదము.

కం. పదునెనిమిదివందలడె
బ్బదియేడవయేటఁ జక్ర ♦ వర్తిని యనుపే
రొదవుట లిట్టన్ ప్రభుచే
తఁ దెలిపెడిల్లీవిరాజి ♦ తమహాసభలోన్. 144

## జూబ్లి.

గీ. పదునెనిమిదినూరులయెను ♦ బదియు నేడు
వర్షములవేళ నేఁబది ♦ వర్షములను
రాజ్య మేలె విక్టోరియా ♦ రాజ్ఞి యనుచు
నుత్సవములు ప్రవర్తిల్లె ♦ నూరనూర. 145

సీ. ధీమణి రాజప్ర ♦ తినిధి డఫ్రిన్ ప్రభు
గ్రామణిభార్యతో ♦ రాణిగారు
హిందూమహారాజ్య ♦ మందలిస్త్రీలకు
చేతనయినమేలు ♦ చేయు మనియె
ఘనరాజ్ఞిగారియా ♦ జ్ఞనుగొని యామె స్త్రీ
వైద్యశాలలు పెట్టి ♦ వాసి గాంచె



పదునెనిమిదినూర్ల ♦ పైఁదొంబదియు నేడు
వర్షములకు మహా ♦ హర్ష మొదవ

## డైమండు జూబ్లి.

గీ. నర్వదేండ్లు విక్టోర్యరా ♦ జ్యమున కనుచుఁ
బ్రభువు రాజప్రతినిధిగాఁ ♦ బ్రబలు నెల్గి
సమరుసిమ్లాసభాభవ ♦ నమున మిగుల
రాణిగారిపాలనఁగూర్చి ♦ ప్రస్తుతించె. 146

చ. ఎడనెడ సంగరంబు లొక ♦ యించుక యించుక సంభవించినన్
జడుపొకయింతగానక ప్ర ♦ జల్ సుఖియింతురి స్వదేశభూమి నా
క్రైడయును యుద్ధ మన్న పలు ♦ కేవినరామికి హర్ష మొంది పెం
పడరగఁ జక్రవర్తిని ద ♦ యామయియై గడియించెఁ గీర్తులన్. 147

## దేశాభివృద్ధి.

గీ. జనులు సౌఖ్యంబు భూమి వి ♦ శాలతయును
బంటపైరులు వాణిజ్య ♦ పద్ధతులును
సైనికులును దేశక్షేమ ♦ సంగతులును
ధనము మునుపటికంటెఁ బెం ♦ పునవహించె. 148

సీ. నగములచేఁ బుట్టుఁ ♦ దగునగ్నిహోత్రంబు
వైద్యుతశక్తిచేఁ ♦ బ్రబలె నేఁడు
చారముఖంబునన్ ♦ జరిగెడువార్తలు
తంత్రీతతులచేతఁ ♦ దనరె నేఁడు
బహుకాలమునకుఁ బా ♦ ల్పడుమార్గగమనంబు
పొగబండ్లచేఁ దప్పిపోయె నేఁడు
వారధినీటిలోఁ ♦ బడుమహానదులకుఁ
బంటకాల్వలు ద్రవ్వ ♦ బరఁగె నేఁడు

నదుల కానకట్టలు గట్టు ♦ టొదవె నేఁడు
వంతెనలు పొగయోడలున్ ♦ బలిసె నేఁడు
వీనియుపయోగములు దెల్పఁ ♦ బూనుటకును
వేయిశిరములుగలవాఁడు ♦ వెఱఁగుపడును. 149

మ. సమమై రాజపథంబు లెల్లఁ దనరెన్ ♦ జాబుల్ ప్రవర్తిల్లె యం
త్రములే బట్టల నేత నేర్చెఁ గడు చి ♦ త్రంబౌనయోనాళమా
ర్గములన్ నిర్మలవారి వెల్వడియెఁ జో ♦ రవ్రాతముల్ నాశమొం
దె మహారాజ్ఞి మహీప్రజన్ మనుపుచో ♦ దేశంబు వృద్ధిన్ గనెన్. 150

సీ. ధరణీభరము దాల్చి ♦ తండ్రికాలమునాటి
యప్పులు వడ్డితో ♦ నరసి తీర్చె
యువరాజ్యధనము పు ♦ త్రవరేణ్యుఁడు దయించె
నని పెంపు జేసి జ్యే ♦ ష్ఠున కొసంగెఁ
జక్రవర్తులు ఘోర సంగ్రామ మొనరింపఁ
బోవుచో సంధి పొ ♦ ల్పుగ నొనర్చెఁ
జిరకాలముగ రాజ్య ♦ పరిపాలన మొనర్చి
సుగుణసంపదచేతఁ ♦ బొగడు గాంచె
చిన్ననాఁడు సౌందర్య ర ♦ క్షించె ననుచు
కర్ణధారుని రప్పించి ♦ గౌరవించి
మఱియు మద్యోగసద్గరి ♦ మంబు నొసఁగె
దాతలను మించు సత్కీర్తిఁ ♦ దాఁగడించె. 151

సీ. అభివృద్ధిఁ గాంచె రా ♦ జ్యాంగముల్ బందిపో
టులు రూపఱెను లంచ ♦ ములు నశించె
శాసననిర్మాణ ♦ సభల నేర్పఱిచిరి
శిశుహత్య నరబలుల్ ♦ సిడులు పోయె



స్వప్రజ లుద్యోగ ♦ సంప్రాప్తి నొందిరి
పాశహస్తులపేరు ♦ నాశమొందె
విద్యాభివృద్ధులన్ ♦ విలసిల్లె దేశంబు
నజ్ఞానులును బీద ♦ లసదులైరి
సరవి హిందూమహారాజ్య ♦ చక్రవర్తి
నీగరిమఁ దాల్చి విక్టోరి ♦ యాగుణాఢ్య
యై మహీపాలన మొనర్ప ♦ నమితకీర్తి
కాంత యేతెంచె నామెను గౌరవింప. 152

ఉ. సర్వవిభూతులన్ దనరి ♦ శాశ్వతమైనయశంబు గాంచియున్
గర్వము లేక తాఁ గనిన ♦ కానుపుతో సరిగాజనంబునీ
యుర్విని బ్రోచుధర్మగుణ ♦ యుక్తను యంప్రిసఫిండియామణిన్
శార్వరిమాఘప్రాగ్విదియ ♦ సాయము కోల్పడినార మక్కటా. 153

## ఆల్బర్టు యెడ్వర్డుగారి పట్టాభిషేకోత్సవము.

సీ. శ్రీమీఱ వసుధ నీ ♦ స్థితికిఁ దెచ్చినమహా
రాజ్ఞిగారియనంత ♦ రమ్మున నామె
కగ్రతనయులైన యాల్బర్టు యెడ్వర్డు
గారిపట్టాభిషే ♦ కంబు నేఁడు
జరుగుచుండెను వారి ♦ సంరక్షితప్రజా
సంఘంబు గొల్వను ♦ త్సవము దనర
చక్రవర్తికి రాజ ♦ చక్రంబునకును భూ
చక్రంబునకు జగ త్సంతతులకు
రక్షకుఁడ వీవు జగదేక ♦ సాక్షివీవు
సర్వశక్తుఁడ వీవు వి ♦ శ్వపతి వీవు

సదయ నీబిడ్డలము మమ్ము ♦ సాకుమయ్య
భక్తవత్సల సర్వేశ ♦ పరమపురుష. 154

మాలినీ.

జగదవన సుశీలా ♦ సర్వధర్మానుకూలా
సుగుణగణవరిష్ఠా ♦ శుద్ధ సత్వప్రతిష్ఠా
నిగమవినుతకీర్తీ ♦ నిత్యసత్యానువర్తీ
త్రిగుణవిరహితాత్మా ♦ దివ్యతేజోమహాత్మా. 155

సంపూర్ణము.



# "Life of Her Majesty Queen Victoria the Great."

## PART I.

PRAYERS:—

Having served *Vishtnu* (the Protector) as the Lord who shines adorned with *Lakshmi* and the gem of Kousthubhum on His breast, and who has a lotus at His navel, having bowed to *Brahma* (the Creator) as the Lord who is the Husband of *Sarasvathi* and who is saluted by all the leading sages, and having worshipped *Mahesvara* (the grand Director) as the greatest of all the Lords and as the Lord of *Gouri*, His divine consort who has won his confidence to such an extent as to have the rare privilege of occupying no less than half of his own body, I pray, in my heart, to these Three great Representations or Manifestations of the Supreme God, together with their complimentary, many sided Powers, for the sole purpose of securing the grand object of Tranquility to all (the nations of the world).

2. O God, the Almighty! Pray listen. I have begun to write the History of the great *Queen Victoria*, to my great satisfaction, after devoutly praising my own protecting Diety and after worshipping *Vighnapathi* (controller of disturbing influences) and *Vani* (commander over all speaking powers).

## INTRODUCTION.

3. There is a prosperous city called "London" with lines of palaces, chariots (coaches), horses and loyal warriors &c. The Royal family of the great Hanover House rules over it, the people praising the rule with delight.

## PARENTAGE.

4. The grand-father of the great Queen was George III. He gained fame having satisfactorily reigned for 60 years and lived for 82 years. He was the father of 15 children. His eldest son reigned for 10 years. The 2nd having predeceased the first, the 3rd son reigned happily for 7 years. The fourth son was the illustrious father of the great Queen. Their names are, in order, George IV, Duke of York, William IV and Edward. The daughter of the Prince of Saxe-Coburg (in Germany) was the mother of the Virtuous Queen.



5. The lovely Charlotte, daughter of George IV married the Queen's maternal uncle and was the heir-apparent to the throne but she soon had to go to the Higher world. George III was sorry to find that the Duke of York had no children. He had, therefore, to see his next two sons soon married.

6. William had no sons, while the illustrious wife of the Duke of Kent who won the heart of her lord became the mother of the glorious soveriegn of the land.

## BIRTH.

7 & 8. At the auspicious Lagnum (a sign of Zodiac) which is *Meshum* occupied by the planets of Mars & Venus, while the second from the Lagnum was occupied by the Sun and by the Mercury with their appropriate lusters, the 6th by the shadowy planet called Kethu and the eleventh by the Moon and by the Jupiter and while the 12th was presided over by the Saturn and by the other shadowy planet called Rahu, the 24th Constellation called Satabhisham not having passed quadrant of the said Lunar Mansion and on the day-break of Friday, the 4th day after the full-moon-day of the Hindu month of Vysagham in the year of Vikrama, the grand Queen

came forth into the world as the Sun issued forth at the dawn to govern all over the world attracting the praises from all the wise people of the earth.

9. The conjunction of the Moon with the Jupiter in the 11th place at the time of birth is a rare phenomenon observed only in the case of Sri Ramabhadra (of Ramayana) of the old, and now in the case of this present Queen, the effect thereof being the possession of supremacy over almost all the Emperors of the world.

## NAME-GIVING.

10. Edward, the most virtuous among the brothers, named the daughter (Queen) as *Alexandrina Victoria* after the names of Alexander, the Czar of Russia and of Victoria her own mother.

## EARLY LIFE.

11. In the palace of Kensington in London the child (Queen) was being brought up and in her 4th month, she was vaccinated as a preventative against small-pox, and on the completion of the 6th month, the parents took the child to the town of Sidmouth.

12. The nurse in charge of the Royal child was carrying the child in her arms to show her the



beauties of the gardens. A boy was shooting at sparrows close by. An arrow aimed at the birds by him missed the aim and fell very near the child who had a narrow escape. Her father, Duke of Kent, naturally of a very kind disposition, excused the offender and sent him away. Thus an accident was averted.

13. Edward was happy for eight months, fondly bringing up his beloved daughter. On his sudden death Prince Leopald, her maternal uncle came and took back the child and the mother to the palace where she was born (Kensington). He was there bringing her up.

14. The child (Queen) mistaking her paternal uncle for her own father, used to smile cheerfully, extend her tender arms about him making sweet sounds whenever the Duke of York used to go to grace his eyes with the sight of the child born to his own brother. He was all the more sorry and pained at heart at the untimely loss of her father (who could no more appear to her eyes). He was also contributing, to her comfort always in many other ways.

15. In an open air calm drive, the horse of the carriage in which the Royal child was seated, got

frightened by a dog running behind the carriage. The child was thrown out into the rut when a soldier close by, lifted her up, unhurt.

16. Under the directions of her mother she acquired learning and wisdom in her early life alone, suitable to the high position she was expected to fill in her after life. She gladly received religious instructions from the Reverend Davys (who also taught her her letters) she gained the esteem of all on the earth by the splendour of her virtuous qualities under the proper bringing up of her governess Baroness Lehezen who used to pay her every regard due to a Royal Princess.

17. Following the precepts of her tutors that expenditure should never exceed the income, she used to husband the monthly allowance for toys &c. in a proper manner. She used to be kind to the poor. She spoke only the truth.

On one occasion, a poor man was crying out of hunger in the market. She mortgaged the toy she bought and gave him the money raised thereon. He blessed her that she would be the Queen. He then went away saying he was restored to life. The princess then returned home and went to her mother with great delight.



18. The princess told her mother, the old man's blessings gladly and wanted to hear the meaning thereof. The mother though pleased at heart, did not give out the meaning, (lest she should get proud) but continued to teach her morals always.

19. Her mother appointed particular hour for particular duties every day. Eight O'clock in the morning was her break-fast time, after that, it was time for a drive or a walk. From ten to twelve, she had her lessons, after which she amused herself with her toys. At 2 P. M., she had her dinner, after which, she had to revise her lessons till 4 P. M. when she had to start on a drive. Next she had to visit flower gardens, where she used to water the flowers (running about with a little watering pot). Next on horse-back, she used to go through the streets observing the beauties thereof. She used to take her supper along with her mother. She would then retire to bed (at 9. P.M.)

20. The princess Victoria learnt her lessons with great attention from Doctor Davys and from her governess Baroness Lehezen and used to spend her remaining time with her mother.

21. She learnt German, French and Latin. She spoke with fluency several (modern) languages

of her country. She was well instructed in the laws of her country, in Mathematics and in Botany & other natural sciences. In music and drawing, she became proficient. She knew dancing and archery also.

22. Prince Leopald used to enquire after the welfare of his sister's daughter, wishing for her health and education. He used to take, at the same time, particular care of the education of his brother's son.

